క్లుప్తంగా

తడి, పొడి చెత్తపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని 23వ వార్డులో కాలనీవాసులకు తడి, పొడి చెత్తపై మున్సిపల్ అధికారులు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శానిటరి ఎస్సై గజనాంద్ మాట్లాడుతూ.. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరు చేసి ఇంటింటికి వచ్చే మున్సిపల్ చెత్త వాహనాల్లో వేయాలని సూచించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, వార్డు ఆఫీసర్ పృథ్వీరాజ్, మెప్మా ఆర్పీలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని తెలంగాణ యూనివర్సిటీ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్ అధికారి సాయి అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన విజేత డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సంజీవ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆనంద్, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి



వేడుకల్లో ముఖ్య అతిథిని సన్మానిస్తున్న ట్రస్మా ప్రతినిధులు

బోధన్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను, ఉపాధ్యాయుల ఆకాంక్షలను నెరవేర్చాలని సినీనటుడు మనం వెంకటేశ్వర్‌రావు, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సామ నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని సాయిప్రసన్న పాఠశాల వార్షికోత్సవ వేడకలకు హాజరై మాట్లాడారు.విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయప్రకాశ్, కొడాలి కిశోర్‌కుమార్, హరికృష్ణ, శరత్‌రెడ్డి, యార్లగడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన



సులేమాన్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న టైలర్లు

రుద్రూర్: మండలంలోని సులేమాన్‌నగర్‌లో టైలర్ వృత్తిని కాపాడాలని దర్జీలు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అంతర్జాతీయ టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టైలర్ వర్కర్స్ యూనియన్ మండల కన్వీనర్ నరేశ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ విధానాల వల్ల చేతి వృత్తులు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. టైలర్ వృత్తి మీద ఆధారపడి జీవించే కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సత్యనారాయణ, అహ్మద్, లతీఫ్, ఫెరోజ్, మహబూబ్, తాహెర్, అల్మాస్, ఆరీఫ్, గోరె బాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

రుద్రూర్: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఆలయంలో ఉదయం నుంచి రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. కలుష పూజ, రుద్రాభిషేకం, శ్రీ లక్ష్మీగణపతి హోమం, మహా చండీ హోమం నిర్వహించారు. భజనలు, సంకీర్తనలతో ఆలయం మారుమ్రోగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బి సంజీవరెడ్డి, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



వేల్పూర్‌లో ప్రదర్శనలను తిలకిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



పోతంగల్ హైస్కూల్‌లో..

ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలి

- జాతీయ సైన్స్ దినోత్సవంలో వక్తలు
- విజేతలకు బహుమతులు అందజేత



నవీపేట: శివతండాలోని ప్రాథమిక పాఠశాలలో తయారు చేసిన ప్రదర్శనలతో విద్యార్థులు

బోధన్/డొంకేశ్వర్/ వేల్పూర్/ నవీపేట/ బాల్కొండ/కమ్మర్‌పల్లి/ పెర్కిట్/ఆర్మూర్‌టౌన్/ రుద్రూర్: విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని పలువురు వక్తలు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్, నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నోబెల్ గ్రహీత సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. బోధన్ పట్టణ కేంద్రంలోని విజయసాయి హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్ హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి శాస్త్రవేత్త కావాలని ఆకాంక్షించారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో, నూత్‌పల్లిలోని బీసీ గురుకుల పాఠశాలలో నేషనల్ సైన్స్ డే నిర్వహించారు. వేల్పూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ డే కార్యక్రమాన్ని హెచ్ఎం రాజన్న ప్రారంభించారు. విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్, వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసపోటీలు నిర్వహించారు. విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. నవీపేట మండలంలోని శివతండాలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సైన్స్‌డే నిర్వహించారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఉషాజ్యోతి హైస్కూల్‌లో విద్యార్థులు తయారు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని నలంద హైస్కూల్, పట్టణంలోని మాధవి విద్యాలయంలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు ఆర్మూర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఎంఈవో రాజాగంగారాం హాజరయ్యారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. వర్ని, పోతంగల్, కోటగిరి, రుద్రూర్, చందూర్ మోస్రా మండలాల్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



వర్నిలో సైన్స్ ప్రదర్శనలు తిలకిస్తున్న జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్



ఆర్మూర్: శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టులను వీక్షిస్తున్న ఎంఈవో రాజాగంగారాం



కమ్మర్‌పల్లిలో.. ఉపాధ్యాయులు



డొంకేశ్వర్: నూత్‌పల్లిలో ప్రదర్శనలు తిలకిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్ రావు



డొంకేశ్వర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



ముప్కాల్ ఉన్నత పాఠశాలలో నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



వడ్డేపల్లి హైస్కూల్‌లో..



పెర్కిట్: నలంద హైస్కూల్‌లో..



బోధన్ విజయసాయిలో ప్రతిభ చాటిన విద్యార్థినులతో జిల్లా సైన్స్ అధికారి, ప్రిన్సిపాల్



ముప్కాల్ మండలం రెంజర్లలో..



పెర్కిట్: మాధవి విద్యాలయంలో..

ఘనంగా ప్రపంచ టైలర్స్ డే



ఆర్మూర్‌లో దర్జీలను సన్మానిస్తున్న సభ్యులు



వేల్పూర్: పడగల్‌లో..

ఆర్మూర్‌టౌన్/ వేల్పూర్: ఆర్మూర్ పట్టణంలోని మేరు సంఘ భవనంలో శుక్రవారం ప్రపంచ టైలర్స్ డేను మేరు సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. టైలర్ వృత్తిలో సేవలందించిన సీనియర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రయంలో మేరు సంఘం పట్టణ అధ్యక్షుడు రవినాథ్, దీకొండ లక్ష్మణ్, గంగాధర్, కొట్టూర్ వినోద్, దీకొండ సురేశ్, కాలనీవాసులు పాల్గొన్నారు. వేల్పూర్ మండలం పడగల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్‌డే నిర్వహించారు. గ్రామంలోని దర్జీలను సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, నారాయణగౌడ్, గ్రామపెద్దలు మీసాల సురేశ్, దయాశీల్, పుణ్యరాజ్, చిన్నసాయన్న, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం



ఎంపీడీవోను సన్మానిస్తున్న జెడ్పీ సీఈవో

రుద్రూర్: పదవీ విరమణ చేస్తున్న ఎంపీడీవో సురేశ్‌బాబు అంకిత భావంతో విధులు నిర్వహించారని జెడ్పీ సీఈవో సాయాగౌడ్ అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం జీపీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు సురేశ్‌బాబును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఐకేపీ, ఈజీఎస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మోతె రాజరాజేశ్వర స్వామి జాతర



మోతెలో జాతరకు సిద్ధమైన ఆలయం

వేల్పూర్: వేల్పూర్ మండలం మోతె గ్రామంలోని రాజరాజేశ్వరస్వామి జాతర శనివారం జరుగనుంది. జాతరకు స్థానిక గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏడాది శివరాత్రి తర్వాత మూడు రోజులకు ఈ జాతర జరగడం ప్రత్యేకత. పురాతన కాలంలో గ్రామస్తులు శివరాత్రికి వేములవాడలో రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని మూడు రోజులకు కాలినడకన గ్రామానికి చేరుకుని, గ్రామంలో జాతర నిర్వహించేవారని చెబుతుంటారు. దాంతో ప్రతి ఏటా శివరాత్రి తర్వాత మూడు రోజులకు జాతరను నిర్వహిస్తున్నారు. సంప్రదాయపూజలు, బలిహరణం నిర్వహించి, ఆలయం చుట్టూ మూడుసార్లు రథోత్సవం నిర్వహిస్తారు. జాతరకు వచ్చే భక్తులకు అన్నదానం చేస్తారు. మోతె గ్రామస్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల భక్తులు జాతరకు తరలివస్తారు.

ప్రణాళిక ప్రకారం చదవాలి



ప్రతిభ కనబర్చిన విద్యార్థుతో ఉపాధ్యాయులు

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని రంగుల రాట్నం టీవీ సీరియల్ నటీమనులు పద్మావతి, దివ్య అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని స్మైల్‌ద స్కూల్ 15వ వార్షికోత్సవ వేడుకలు పెర్కిట్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ రఫియొద్దీన్ గోహార్, ప్రిన్సిపాల్ షబానా గోహార్, ఉపాధ్యాయులు ప్రసన్న, లక్ష్మి, సవిత, సింధూర, శ్రావణి, సిందూజ రోజా, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ



నందిపేట్: మండలంలోని శాపూర్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు గ్రామ యువకులు శుక్రవారం విరాళాలు సేకరించారు. కేదారీశ్వర ఆశ్రమ కమిటీ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్ 51 సిమెంట్ బస్తాలతో పాటు స్థానికులు విరాళాలు అందించినట్లు యువకులు తెలిపారు.

యూరియా కొరత లేదు

బాల్కొండ: మండల కేంద్రంలోని సహకార సంఘం పరిధిలో యూరియాకు ఎలాంటి కొరత లేదని సహకార సంఘం చైర్మన్ నాగులపల్లి సురాజ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం గోదాంలో గురువారం రాత్రి మరో లోడ్ యూరియా వచ్చిందన్నారు. రైతులు ఆందోళన చెందవద్దన్నారు. రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉందని అన్నారు.

డిగ్రీ కళాశాలలో 'మాక్ పార్లమెంట్'



మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థినులు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం 'మాక్ పార్లమెంట్' నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ చంద్రిక తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు పార్లమెంటరీ విధివిధానాలు, బిల్లుల రూపకల్పన, స్పీకర్ బాధ్యతలు, ప్రశ్నోత్తర సమయం వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు సులోచన, సుష్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు



రోడ్డుపై పైప్ లీకేజీ అయి వృథాగా పోతున్న నీరు

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రజలు

ఆర్మూర్‌టౌన్: మిషన్ భగీరథ మంచినీరు పైపు లీకేజీ కావడంతో కొన్ని రోజుల నుంచి నీళ్లు వృథాగా పోతున్నాయి. ఆర్మూర్ పట్టణంలోని పలు చోట్ల రోడ్లపై మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలు కావడంతో నీరు అధికంగా పారుతోంది. అయినా అధికారులు స్పందించడం లేదు. దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ఇంజినీర్లు(ఏఈ), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు(డీఈఈ) లేకపోవడంతో పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. గత నెల 31న ఏఈ, డీఈఈలు బదిలీ అయ్యారు. ఇప్పటివరకు కొత్త అధికారుల నియామకం జరగలేదు. ప్రస్తుతం ఇంజినీరింగ్ విభాగం పూర్తిగా ఇన్‌చార్జి డీఈ ఆధ్వర్యంలోనే కొనసాగుతోంది. ఫలితంగా, మున్సిపల్ పరిధిలో పైప్‌లైన్ లీకేజీలు పెరిగి ప్రజలకు నీటి సమస్య తలెత్తుతోంది. మరోవైపు బాల్కొండ మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీటిశుద్ధి కేంద్రం పనులను పరిశీలిస్తున్నారు. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఇంజినీరింగ్ విభాగం అస్తవ్యస్తం

అధికారుల కొరత కారణంగా ఇంజినీరింగ్ విభాగం పూర్తిగా ఔట్‌సోర్సింగ్ సిబ్బందిపై ఆధారపడుతోంది. దీంతో పనుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో లీకేజీలు మరమ్మతుకు నోచుకోవడంలో ఆలస్యం జరుగుతోంది.



బాల్కొండలో నీటిశుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

వేసవి ముందే చర్యలు తీసుకోవాలి

రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్య రాకుండా ఉండేందుకు పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేపట్టి పూర్తి స్థాయి ఇంజినీరింగ్ అధికారులను నియమించాలి. అలా చేస్తే నీటిసమస్యలు ఉండవు. ఇకనైనా అధికారులు స్పందించి ఇంజినీరింగ్ విభాగాన్ని పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

లీకేజీలను పట్టించుకోవడం లేదు

జెండాగల్లీ ప్రాంతంలో ప్రతిరోజు ఉదయం నీరు వృథాగా పోతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు చేస్తే నీరు వృథాగా పోకుండా ఉంటుంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.– రాజ్‌కుమార్, ఆర్మూర్

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థికి చెక్కు అందజేస్తున్న నిర్వాహకులు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

బోధన్‌టౌన్: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఉషోదయ జూనియర్, మహిళా కళాశాల వార్షికోత్సవ వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని సూచించారు. అనంతరం గతేడాది ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కుల సాధించిన విద్యార్థికి నగదు బహుమతిని అతిథులు అందజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సముద్రాల నరసింహచారి, కళాశాల కరస్పాండెంట్ సూర్యప్రకాశ్, చైర్మన్ దుష్యంత్, ఉమణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1: ఛావా(హిందీ)-10.15, శబ్దం (తెలుగు) -1.35, సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) -4.40, అగత్యా(తెలుగు)-7.50, రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.40
- స్క్రీన్-2: శబ్దం(తెలుగు)-10.05, ఛావా (హిందీ) -1.10, 7.35, 10.55, మజాకా (తెలుగు) -4.30
- స్క్రీన్-3-: రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.10, మజాకా(తెలుగు)-1.20, గ్యాంగ్స్ ఆఫ్ వేస్ పూర్(హిందీ)-4.25, శబ్దం(తెలుగు)-7.40, 10.45
- స్క్రీన్-4: నేనెక్కడున్నా(తెలుగు)-10.45, గార్డ్(తెలుగు)-1.25, ఛావా(హిందీ)-4.00, రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.20, మజాకా(తెలుగు)-10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పిషియన్)

- స్క్రీన్-1: ఛావా(హిందీ)-11.00, 4.40, 7.30, 10.20, అగత్యా(తెలుగు)-1.40
- స్క్రీన్-2: అగత్యా(తెలుగు)-11.00, 4.40, మజాకా (తెలుగు) - 1.45, 7.35, 10.30
- స్క్రీన్-3: గార్డ్(తెలుగు)-10.50, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్(తెలుగు)-1.40, 7.30, శబ్దం (తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: ఛావా(హిందీ)-10.05, మజాకా (తెలుగు) - 1.25, టర్న్ ఆఫ్‌ది డ్రాగన్ (తెలుగు)-4.30, 7.40, 10.50
- స్క్రీన్-2: సందీప్‌కిషన్ మజాకా(తెలుగు)- 10.00, 4.15, రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)- 1.05, ఛావా(హిందీ)-7.20, 10.40
- స్క్రీన్-3: రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-9.40, ఛావా(హిందీ)-12.50, తండేల్(తెలుగు) - 4.10, 10.20, మజాకా(తెలుగు) - 7.15
- స్క్రీన్ -4: ఓయ్(తెలుగు)-10.05, జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-1.30, ఛావా(హిందీ)-4.20, సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 7.40, మజాకా(తెలుగు)-10.40

లలితామహల్	తండేల్
దేవి	మజాకా
నటరాజ్	ఛావా(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	130
		లైవ్	80
స్కిన్‌లెస్	150	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,200	వెండి(కిలో)	1,00,500
22 క్యారెట్స్	81,900		

– నిజామాబాద్ బిజినెస్